విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 12, జూన్ 2025

ఐదేళ్ల విధ్వంస పాలనతో రాష్ట్రం అధోగతి

విశాలాంధ్ర-పాణ్యం : ఐదేళ్లలో గోరుకల్లు రిజర్వాయర్‌కు కనీసం మరమ్మత్తుల కూడా నిధులు విడుదల చేయ కపోవడం దారుణం అని భారీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.

మండల పరిధిలోని గోరుకల్లు రిజర్వాయ ర్‌ను బుధవారం భార్య నీటి వరదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు,ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి పరిశీలించారు. మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం రూ.18,000 కోట్ల బకాయిలు పెట్టింది వాటికి వడ్డీలు చెల్లించడానికి ఇబ్బందులు పడుతు న్నామన్నారు. రాయలసీమ బిడ్డలం చెప్పుకునే వైసీపీ నాయకులు రాయ లసీమకు ఎలాంటి నిధులు ఇవ్వక పోవడంతోనే ప్రాజెక్టులకు ఈ పరిస్థితి వచ్చిందన్నారు. రాయలసీమకు వరప్రసాదంగా ఉన్న శ్రీశైలం ప్రాజెక్టు రూ.30 కోట్లతో మరమ్మతులు చేపడుతున్నాం. హెచ్ఎంఎస్ పనులు వేగవంతంగా చేస్తున్నాం, గోరుకల్లు రిజర్వాయర్‌కు రూ.55 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించాము త్వరలోనే మరమ్మతులు పూర్తి చేస్తామన్నారు. రిజర్వాయర్ చీఫ్ ఇంజనీరింగ్ అధికారులు,టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతులు దిగుబడిపై దృష్టి సారించాలి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : రైతులు మెరుగైన దిగుబడిని సాధించడానికి శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ ఆదాయాన్ని తగ్గించే దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ ఆవరణంలోని వ్యవసాయ పరిశోధన కేంద్ర ప్రాంగణంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి మురళీ కృష్ణ, వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ రైతులు శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు ఇస్తున్న సూచనలు, సలహాలు పాటిస్తూ మెరుగైన దిగుబడి సాధిస్తూ పెట్టుబడిని తగ్గించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో నీటి సదుపాయం, సారవంతమైన భూమి సంవృద్ధిగా ఉందన్నారు. రానున్న రోజుల్లో వర్షాలు బాగా కురిసే అవకాశం ఉందని, భూమి సారవంతంగా ఉంటేనే పెట్టుబడి తగ్గి దిగుబడి పెరిగి రైతులకు మంచి ఆదాయం వచ్చే అవకాశం ఉంటుందన్నారు. రైతు బాగుంటేనే జిల్లా, రాష్ట్రం, దేశం అభివృద్ధి పరంగా ముందుకు వెళుందన్నారు. రైతులకు అవసరమైన తోడ్పాటు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. రైతులు పంట పొలాలను ఖాళీగా ఉంచకుండా ఏదో ఒక పంట వేస్తూ ఉండాలన్నారు. చిరుధాన్యా పంటలైన కొర్రలు, రాగులు, సోయాబీన్ తదితర పంటలు వేసేలా రైతులను ప్రోత్సాహించాలన్నారు. అలాగే ప్రకృతి వ్యవసాయంపై కూడా పెద్ద ఎత్తున దృష్టి సారించాలని జిల్లాలో పురుగుల మందులు, నీటిని అవసరానికి మించి వినియోగిస్తున్నారని వాటిని తగ్గించే దిశగా అవగాహన కల్పించాలన్నారు. రైతు కుటుంబాలు కూడా ఆనందంగా, సంతోషంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

కూటమి ప్రభుత్వంతోనే పట్టణ అభివృద్ధి

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : కూటమి ప్రభుత్వంతోనే పట్టణ అభివృద్ధి సాధ్యమవుతుందని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలో ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి రూ.1.11 కోట్ల నిధులతో నూతనంగా రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి, పనులు శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ప్రారంభించారు. అనంతరం రూ.18 లక్షల నిధుల వ్యయంతో హిందూ శ్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణానికి భూమిపూజ చేసి, పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏడాది పాలనలో నియోజకవర్గ అభివృద్ధికి రూ.150 కోట్ల నిధుల మంజూరు చేశామన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషి, ప్రధాని మోదీ సహకారంతో ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు చిత్తశుద్ధితో కృషి, ఎన్డీయే ప్రభుత్వం ఏడాదిలో తెచ్చిన నిధులు వైసీపీ ఐదేళ్లో కూడా తేలేదన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి మరో రూ.355 కోట్ల అంచనాలతో ప్రతిపాదనలు, వెన్నుపోటు దినం అంటూ మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అవాకులు చెవాకులు మాట్లాడుతున్నారని తెలిపారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో శిల్పా నియోజకవర్గానికి ఎన్ని నిధులు తెచ్చాడని ప్రశ్నించారు. నేను ఎన్ని తెచ్చానో చూపిస్తా చర్చకు సిద్ధమా, శిల్పా అవినీతి చిట్టా రెడ్ బుక్ లో రెడీ అవుతుంది, సాక్ష్యాధారాలతో త్వరలోనే జైలు శిక్ష తప్పదన్నారు. మున్సిపల్ చైర్మన్ మారుఫ్ ఆసియా, రషీద్, మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, తహసిల్దార్ రత్న రాధిక, టిడిపి పట్టణ అధ్యక్షుడు వేణు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

రహదారి నిర్మాణాలకు
రూ.10.89 కోట్లు కేటాయింపు

- సంజీవ్ నగర్ నుండి శ్రీనివాస నగర్ సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.4.5 కోట్లు
- రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : జిల్లాలో వివిధ పథకాల క్రింద మంజూరైన రహదారి నిర్మాణాలకు నిధులు మంజూరు చేయడం జరిగిందని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. బుధవారం స్థానిక సంజీవ్ గేటు వద్ద సంజీవ్ నగర్ నుండి శ్రీనివాస నగర్ వరకు వివిధ నిధులతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ తో కలిసి రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆర్ అండ్ బీ డిఈ శ్రీధర్ రెడ్డి, అదనపు మున్సిపల్ కమీషనర్ దాసు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ పథకాల క్రింద మంజూరైన వివిధ రహదారి పనులు, ఇతర నిర్మాణ పనులకు అనుమతులు రావడం జరిగిందన్నారు. జిల్లాలో రహదారి పనులు, తదితర మొత్తం 7పనులకు గాను రూ.10.89 కోట్లు కేటాయించారని, అదే విధంగా సంజీవ్ నగర్ నుండి శ్రీనివాస నగర్ వరకు నిర్మించనున్న సిమెంటు రోడ్లు నిర్మాణాలు చేయడానికి గాను రూ.4.5 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. జిల్లాలో ఇంత పెద్ద ఎత్తున రహదారి, తదితర నిర్మాణ పనులకు అనుమతులు వచ్చేందుకు కృషి చేసిన రహదారి, భవనాల మౌలిక సదుపాయాల మంత్రి జనార్ధన్ రెడ్డికి జిల్లా ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటై సంవత్సరం పూర్తైన సందర్భంగా వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా జిల్లాలో వివిధ ఇంజనీరింగ్ శాఖలకు చెందిన 968 పనులకు గాను 102.62 కోట్లతో ప్రారంభించడం జరుగుతుందన్నారు. 198 పనులకు రూ.206.14 కోట్లకు సంబంధించిన శంకుస్థాపన చేయడం జరుగుతోందన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గాల ప్రజాప్రతినిధులు అధికారులు, ప్రజలు కూడా పెద్ద ఎత్తున పాలు పంచుకోవాలన్నారు.

సబ్సిడీ విత్తనాలు పంపిణీ చేయాలి

విశాలాంధ్ర - డోన్ : రైతులకు సకాలంలో సబ్సిడీ విత్తనాలను పంపిణీ చేయాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం డోన్ పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సుంకయ్య,మండల కార్యదర్శి నారాయణ,పట్టణ కార్యదర్శి మెటా రాముడు,పట్టణ సహాయ కార్యదర్శి రామ్మోహన్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని రైతన్నలు ఖరీఫ్ సాగుకు సిద్ధమవుతున్నారని, ఇప్పటికే సీజన్ ప్రారంభం కావడంతో దుక్కులు, దున్నడం ఎరువులు చెల్లడం తదితర సేద్యం పనుల్లో నిమగ్నమయ్యారన్నారు. అనుకులిస్తే మరో 20 రోజుల్లో విత్తనాలు నాటి పనుల్లో పూర్తయ్యే అవకాశం ఉందన్నారు. ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ముందుగానే ప్రకటించిందని, సాగు విస్తరణం మరింత పెరిగే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అధికారులే అంచనా కూడా వేశారన్నారు. రైతులకు ఏ కొరత లేకుండా ఎరువులతోపాటు, విత్తనాల పంపిణీ కూడా తక్షణమే సకాలంలో రైతులకు సబ్సిడీ విత్తనాలు తక్షణమే అందజేయాలని కోరారు. ఏ రైతు కూడా కొరత లేకుండా సబ్సిడీ విత్తనాలు తక్షణమే మంజూరు చేయాలన్నారు. ఇప్పటికే ప్రభుత్వ అధికారులు రైతాంగానికి అనేక విధాలుగా సకాలంలో ఆదుకుంటాం విత్తనాలు, ఎరువులు గోడౌన్‌లో నిలువ ఉంచామని పత్రిక ప్రకటన కె పరిమితం కాకుండా రైతుకు సకాలంలో విత్తనాలు అందజేసి ఖరీఫ్ సీజన్లో వేసుకునే విధంగా ఏర్పాట్లు చేయాలని వారు ప్రభుత్వాన్ని అధికారులను కోరారు. అదేవిధంగా రైతులకు ఎరువులకు వ్యవసాయ పెట్టుబడి కోసం బ్యాంకుల్లో స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రుణాలుమంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మార్కెట్ యార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తాం

విశాలాంధ్ర-పాణ్యం : గత పాలకుల నిర్లక్ష్యం మార్కెట్ యార్డ్ అభివృద్ధికి శాపంగా మారిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా మార్కెట్ యార్డ్‌లకు చైర్మన్ డైరెక్టర్లను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నియమించి, మార్కెట్ యాడ్‌లను అభివృద్ధి పథంలో నడిపించడం జరుగుతుందని పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అన్నారు. మార్కెట్ యార్డులో బుధవారం మార్కెట్ యార్డ్ చైర్మన్,డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి,నందికొట్కూర్ టిడిపి ఇన్చార్జి గౌరు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. మార్కెట్ యార్డ్ చైర్మన్గా అంగజాల గీత యాదవ్,వైస్ చైర్మన్‌గా గోవర్ధన్ రెడ్డి,14 మంది డైరెక్టర్ చేత మార్కెట్ యార్డ్ సెక్రెటరీ రవికుమార్ ప్రమాణస్వీకారం చేయించారు.

అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - బండి ఆత్మకూర్ : మండలం కేంద్రంలోని 25 లక్షలతో నూతనంగా నిర్మించిన రోడ్డును అనంతరం బండి ఆత్మకూరు వయా ఎర్రగుంట్ల వయా కొరటమద్ది గ్రామాల మధ్య 3.70 కోట్ల నిధులతో నూతనంగా నిర్మించిన తారు రోడ్డును శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. కేసి కెనాల్ చైర్మన్ రామలింగారెడ్డి టిడిపి నాయకులు నందిపాటి నరసింహారెడ్డి బైరెడ్డి సుబ్బారెడ్డి, బైరెడ్డి మధుసూదన్ రెడ్డి సిద్దయ్య నీటి సంఘం చైర్మన్ సుధాకర్ రెడ్డిఅంజాద్ మల్లేశ్వర్ రెడ్డి లింగారెడ్డి పాల రాముడు. లక్ష్మిరెడ్డి అధికారులు ఏఈ సతీష్ కుమార్ మల్లికార్జున వెంకటరాముడు తాసిల్దార్ పద్మావతి ఎంపీడీవో దస్తగిరి ఏపీవో వసుధ తదితరులు పాల్గొన్నారు.

సమస్య ఉంటే నేరుగా కలవండి

విశాలాంధ్ర - డోన్ రూరల్ : సమస్య ఉంటే నేరుగా కలవండని తహశీల్దార్ రవికుమార్ అన్నారు. బుధవారం ఆయన తహశీల్దార్‌గా భాధ్యతలు స్వీకరించిన తర్వాత విఆర్‌ఓలకు సూచనలు చేశారు. వృత్తి పరంగా అనుమానాలుంటే నివృత్తి చేసుకుని పరిష్కరించు కోవాలని సూచించారు. వర్షా కాలంలో గ్రామాలలో పాత భవనాలు ఉంటే విఆర్‌ఓలు ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు.నూతనంగా భాద్యతలు స్వీకరించిన రవికుమార్ డిటి సునీల్ రాజ్, మండల సర్వేయర్ జగదీశ్, విఆర్ ఓలు శుభాకాంక్షలు తెలిపారు.

గ్రంధాలయం పరిశీలన..

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : శ్రీ పింగళి సూరన స్మారక శాఖా గ్రంధాలయాన్నీ ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కె.ప్రకాష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా రికార్డులను, గ్రంథాలయ ప్రాంగణంను పరిశీలించారు. తదుపరి గ్రంథాలయ అభివృద్ధి కొరకు నంద్యాల పురపాలక, పంచాయతీ కార్యాలయ అధికారులను కలిసి గ్రంథాలయ సంస్థకు జమ కావలసిన సెస్సును సత్వర కాలంలో చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రంథాలయ పాఠకులతో ముచ్చటించి వారి యొక్క అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం గ్రంథాలయ పార్కింగ్ ఆవరణములో పాఠకులతో కలిసి మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ గ్రంథాలయాధికారి ఆర్ఈ శ్రీధర్, విశ్రాంత గ్రంథాలయాధికారి పి.రాఘవరెడ్డి, పాఠకులు లక్ష్మన్న, ప్రదీప్ కుమార్, బ్రహ్మానందరెడ్డి, శ్రీనివాసులు, ఆదినారాయణ, వెంకటేశ్వర్లు, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

విశాలాంధ్ర - వెలుగోడు : వెలుగోడు నుంచి వేల్పనూరు రహదారిలో రూ.1.90 కోట్ల నిధులతో మంచినీళ్ల వాగు బ్రిడ్జి నిర్మాణానికి శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. వెలుగోడు మండలం రేగడగూడూరు - కొర్రపోలూరు రహదారిలో (మండల పరిధి) వరకు రూ.1.95 కోట్ల నిధులతో నూతన రహదారి నిర్మాణానికి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. తహశీల్దార్ శ్రీనివాసులు గౌడ్, ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసులు, ఈవోఆర్‌డి మురారి, టిడిపి నాయకులు అన్నారపు శేషిరెడ్డి, అబ్దుల్ కలాం, మోమిన్ రసూల్, ఖలీల్, ఎల్లాల కృష్ణుడు, వీరభద్రుడు, డాక్టర్ జాకీర్ హుస్సేన్, రఘు స్వామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో చోరీ

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన రామతీర్థం (పుట్టాలమ్మ) క్షేత్రంలో మంగళవారం అర్థరాత్రి భారీ చోరీ జరిగింది. రూ.20 లక్షల విలువైన 21 కిలోల వెండి ఆభరణాలను దుండగులు చోరీ చేశారు. సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి పుట్టపై అలంకరించిన వెండి నాగాభరణం, తొడుగులను చోరీ చేశారు. ఆలయ ఈవో సాయి జయచంద్ర రెడ్డి పిర్యాదు మేరకు రూరల్ సీఐ మురళీధర్ రెడ్డి సంఘటన స్థలాన్ని సందర్శించారు. క్లూస్ టీమ్ డాగ్ స్క్వాడ్ బృందం తనిఖీలు చేపట్టారు. ఈ విషయమై రామతీర్థం ఆలయ ఈవో జయచంద్ర రెడ్డి మీడియాతో మాట్లాడుతూ గత రాత్రి గుర్తుతెలియని దుండగులు ఆలయంలో ప్రవేశించి స్వామి వారి వెండి ఆభరణాలను చోరీ చేయడం జరిగిందని తెలిపారు. ఉదయం 5 గంటలకు ఆలయంలో పూజలు నిర్వహించేందుకు వచ్చిన పూజారులు ఈ విషయాన్ని తమ దృష్టికి తీసుకొని రాగా తాము వెంటనే పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిపారు.

దొంగల కోసం గాలింపు చర్యలు : మండలంలోని రామతీర్థ పుట్టాలమ్మ ఆలయంలో మంగళవారం అర్ధరాత్రి జరిగిన చోరీ కేసులో దొంగల కోసం తీవ్ర గాలింపు చర్యలు చేపట్టినట్లు ఆళ్లగడ్డ రూరల్ సీఐ మురళీధర్ రెడ్డి తెలిపారు. సిఐ మాట్లాడుతూ సుమారు 20 కేజీలు వెండి వస్తువులు చోరీ కావడం జరిగిందన్నారు. క్లూస్ టీం డాగ్ స్క్వాడ్ బృందాలను కూడా రప్పించడం జరిగిందని ఆయన తెలిపారు. ఆలయ ఈవో జయచంద్ర రెడ్డి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ మురళీధర్ రెడ్డి తెలిపారు.

సూపర్ సిక్స్ పథకాలు అమలు పరుస్తాం : మంత్రి

విశాలాంధ్ర - బనగానపల్లె : ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న సూపర్ సిక్స్ పథకాలను తప్పక అముల పరుస్తామని రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. నియోజవర్గ కేంద్రం బనగానపల్లెలో ప్రభు త్వం ఏర్పాటుయై సంవత్సరమైన సందర్భంగా టీడీపీ కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించి ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో సమావేశం నిర్వహించారు. ముందుగా కార్యాలయం ఆవరణంలో అభివృద్ధి పనులకు సంబంధించిన పలు శిలాఫలకను నాయకులు కార్యకర్తలు అధికారుల సమక్షంలో మంత్రి ఆవిష్కరించారు. మంత్రి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు రెండు కొనసాగిస్తామన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలు కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహాయంతో అమలాపరుస్తారన్నారు. ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ, అమ్మ ఒడి పథకాలు అమలు పరుస్తామని, ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అలాగే సూపర్ సిక్స్ పథకాలన్నీ అన్ని అమలుపరస్తామన్నారు. నియోజవర్గ అభివృద్ధి పరుస్తుంటే మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఓర్వలేక తనపై ఆరోపణలు చేయడం జరుగుతుంది అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు యడమ కంటితులసి రెడ్డి, బేదుదల మహేశ్వర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఉప సర్పంచ్ బురానుద్దీన్, పట్టణ అధ్యక్షుడు కాసింబాబు, టంగుటూరి సీనయ్య, నియోజవర్గ బీసీ సెల్ కార్యదర్శి భూషణ, పుల్లారెడ్డి ,ఎస్టీ సెల్ కార్యదర్శి కార్యదర్శి కృష్ణనాయక్, రఘునాథ్ రెడ్డి, ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు రాయలసీమ సలాం, రఘునాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చికెన్ వ్యర్థాలతో కంపు

విశాలాంధ్ర - రుద్రవరం : మండల కేంద్రంలోని డొంక ప్రాంతం నుండి అటవీ శాఖ కార్యాలయం వైపు వెళుతున్న రస్తాలో చికెన్ వ్యర్థాలను గుట్టలు గుట్టలుగా వేయడంతో దుర్వాసన వెద జల్లుతు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామంటూ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రంలో చికెన్ దుకాణాలను నడిపే యాజమాన్యం చికెన్ వ్యర్థ పదార్థాలను తీసుకుని వెళ్లి నిత్యం జన సంచారం చేసే దారిలో వేయడంతో చుట్టుపక్కల గ్రామాల నుండి గంగమ్మ గుడికి, జంబుల పరమేశ్వరి దేవి గుడికి, గుట్టకొండ నరసింహస్వామి గుడికి వెళ్లే భక్తులతో పాటు, వ్యవసాయదారులు, కూలీలు, వాహనదారులు, ప్రజలు వ్యర్థాల నుంచి వచ్చే తీవ్ర దుర్వాసనకు ముక్కు మూసుకొని వెళ్లడమే కాక, చికెన్ వ్యర్థ పదార్థాలను తినేందుకు గుంపులు గుంపులుగా వచ్చే కుక్కలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

తారురోడ్డు నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర - పాములపాడు : మండలంలోని కృష్ణారావు పేట గ్రామం నుండి తుమ్మలూరు గ్రామం వరకు వేసే తారురోడ్డు నిర్మాణానికి పూజ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ వరప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య పాల్గొని భూమి పూజ చేసి ప్రారంభించి అక్కడ ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ తుమ్మలూరు గ్రామపంచాయతీ పరిధిలోని అంబేద్కర్ విగ్రహం నుండి గ్రామంలోకి రూ.34.5లక్షల నాబార్డ్ నిధులతో తారురోడ్డు నిర్మాణం చేపట్టడంజరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి, ఎంపీడీవో- ఎన్.చంద్రశేఖర్,ఎస్సై- కే.సురేష్ బాబు, టిడిపి నాయకులు, పాల్గొన్నారు.

మిగులు సీట్ల భర్తీ కొరకు దరఖాస్తూ చేసుకోండి

విశాలాంధ్ర - వెలుగోడు : వెలుగోడు పట్టణంలోని మోడల్ స్కూల్‌లో మిగులు సీట్ల భర్తీ కొరకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ నళిని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏ.పి మోడల్ స్కూల్ నందు 2025-26 విద్యా సంవత్సరంనకు 7,8,9 తరగతులకు, ఇంటర్ మీడియట్ మొదటి సంవత్సరం చేరగోరు విద్యార్థులు ఆన్లైన్‌లో ఈ నెల 20 వ తేదీ వరకు ఎపిఎంఎస్.సిపిఎస్ఎస్ సైట్ నందు దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. 7తరగతిలో రెండు, 8తరగతిలో ఒకటి, 9తరగతి లో ఒకటి ఖాళీలు ఉన్నాయని, ఇంటర్ మీడియట్ మొదటి సంవత్సరం నందు ఇంతవరకు దరఖాస్తు చేసుకొని వారు చేసుకోవాలని తెలిపారు.

ఆళ్లగడ్డను అభివృద్ధి చేసి చూపిస్తా

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : తాను ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆళ్లగడ్డను అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే అఖిల ప్రియ అన్నారు. బుధవారం పట్టణంలోని అభిరుచి హెూటల్ నుండి సెయింట్ ఆన్స్ స్కూల్ వరకు రూ.25 లక్షలతో నూతనంగా నిర్మించతలపెట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల కోసం.. సంక్షేమం కోసం ఎంతో కష్టపడుతూ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న వైకాపా నాయకులకు అభివృద్ధి కళ్ళకు కనిపించడం లేదా అంటూ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ తేజా రెడ్డి, సానిటరీ అధికారి బాలస్వామి, కౌన్సిలర్ హుస్సేన్ భాష, చింతకుంట రామ శేఖర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ సలాం, రామాచారి, భాస్కర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంకును ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - మహానంది : మహానంది మండలం అబ్బీపురం గ్రామంలోని జల్జీవన్ మిషన్‌లో భాగంగా బుధవారం నూతన వాటర్ ట్యాంకును ప్రారంభించిన శ్రీశైల నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి వీరితోపాటు ఈ కార్యక్రమంలో కేజీ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని తహసిల్దార్ రమాదేవి, స్థానిక సర్పంచ్ శవ్వ లక్ష్మి, ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

వ్యాపార దుకాణాలు తనిఖీ

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : తూనికలు కొలతల్లో మోసాలు లేకుండా యజమానులు చట్టపకారం వ్యాపారాలు నిర్వహించుకోవాలని డోన్ లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ నాగరాజు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని పలు వ్యాపార సముదాయాలు షాపులను ఆయన ఆధ్వర్యంలో తనిఖీ చేశారు. షాపులలోని తూనికలు కొలతల పరికరాలను పరిశీలించారు. ప్రభుత్వం నుండి అన్ని అనుమతులు తీసుకుని చట్టపకారం వ్యాపారాలు నిర్వహించుకోవాలన్నారు. కొలతలు, తూకాలలో మోసాలకు పాల్పడవద్దని హెచ్చరించారు.తూకాల పరికరాలకు యజమానులు అధికారులతో ముద్రలు వేయించుకోవాలని తెలిపారు. కాలం చెల్లిన వేయింగ్ మిషన్లు, తూకాల కొలతల పరికరాలను వాడవద్దని తెలిపారు. కొనుగోలు చేసే వినియోగదారులకు అన్ని హక్కులు ఉంటాయని యజమానులు నిబంధనలు పాటించాలని తెలిపారు.

గ్రామాల్లో ఏరువాక పౌర్ణమి వేడుకలు

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణంలో వర్షరుతువు ప్రారంభంలో వచ్చే పౌర్ణమి సందర్భంగా ఏరువాక పౌర్ణమిని బుధవారం నిర్వహించారు. ఏవో రంగనేతాజీ ఆధ్వర్యంలో పట్టణంలోని రైతు గఫార్ పొలంలో దుక్కిదున్ని ఏరువాక నిర్వహించారు. వర్షాలు సకాలంలో కురిసి రైతులు సుభీక్షంగా ఉండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు జెట్టికుమార్, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి కూలీలతో రస్తా ఏర్పాటు

విశాలాంధ్ర - రుద్రవరం : మండల కేంద్రానికి సమీపంలో వెలసిన జంబుల పరమేశ్వరి దేవి ఆలయానికి ఉపాధి కూలీలతో ఏర్పాటు చేస్తున్న నూతన రస్తాను ఎంపీడీవో భాగ్యలక్ష్మి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జంబుల పరమేశ్వరీ దేవి ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం జాతీయ ఉపాధి హామీ పథకంలో ఉపాధి కూలీలతో రస్తాను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. క్షేత్రస్థాయిలో ఉపాధి కూలీలకు చెందిన మస్టర్, హాజరు పట్టికను పరిశీలించారు. ఈమె వెంట ఈసీ సుబ్బన్న, టెక్నికల్ అసిస్టెంట్ నాగేంద్ర, ఉపాధి హామీ సిబ్బంది ఉన్నారు.

కొలిమిగుండ్ల తహసిల్దార్‌గా శ్రీనివాసులు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : కొలిమిగుండ్ల మండల తహసిల్దార్‌గా శ్రీనివాసులు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల తహసిల్దార్‌ల బదిలీలను ఉన్నతాధికారులు చేపట్టగా అందులో భాగంగా ఇక్కడ తాసిల్దారుగా విధులు నిర్వహిస్తున్న బాలిశ్వర్ రెడ్డిని విజయవాడ సీసీఎల్‌కు బదిలీ చేయగా ఉయ్యాలవాడ తహసిల్దార్‌గా ఉన్న శ్రీనివాసులను కొలిమిగుండ్ల మండలానికి బదిలీ చేశారు. ప్రజలకు సత్వర సేవలు అందించడంతో పాటు అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తానని తెలిపారు. తాసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసులను డిప్యూటీ తాసిల్దార్, ఏఎస్ఓ, ఆర్ ఐ,సీనియర్ అసిస్టెంట్,వీఆర్వోలు తదితరులు కలిసి అభినందనలు తెలిపారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

దేశ సమైక్యతను కాపాడుకుందాం : పి.రామచంద్రయ్య

విశాలాంధ్ర-పత్తికొండ: దేశ సమైక్యత, సమగ్రతను కాపాడుకుందామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య అన్నారు. బుధవారం పట్టణంలోని దిద్ది చేను కొట్టాల కాలనీ శాఖ మహాసభ శాఖ కార్యదర్శి రవికుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పి.రామచంద్రయ్య మాట్లాడుతూ భారతదేశం లౌకిక దేశం అని, మోడీ ప్రభుత్వం మత ప్రాతిపదికన దేశాన్ని విభజిస్తూ కులాలు, మతాల మధ్య చిచ్చులు పెట్టేందుకు కుట్రలు పడుతుందని విమర్శించారు. దేశ స్వాతంత్రోద్యమంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐకి దక్కిందన్నారు. రాజభరణాల రద్దు, బ్యాంకుల జాతీయ కరణ, వెట్టి చాకిరి విముక్తికై, అంటరానితనాన్ని రూపుమాపేందుకు సీపీఐ అనేక ఉద్యమాలు చేపట్టడం జరిగిందన్నారు. సీపీఐ ఆధ్వర్యంలో భూ పోరాటాలు చేపట్టి పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయడం జరిగిందని, పేదలు నివాసం ఉంటున్న కాలనీలలో కనీస సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా సమితి సభ్యులు కారన్న, సురేంద్ర కుమార్, కృష్ణయ్య, పెద్ద ఈరన్న, ప్రజా సంఘాల నాయకులు రంగన్న, నెట్టికంటయ్య, జోహారాపురం కాశి, నాగిరెడ్డి, రామాంజనమ్మ, చంద్రమ్మ, జయలక్ష్మి పాల్గొన్నారు.

అభివృద్ధి.. సంక్షేమం రెండు కళ్ళు

- 2,294 పనులకు రూ. 2014 కోట్లు మంజూరు
- రూ.80 వేల కోట్లతో పోలవరం, బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణం
- మంత్రి నిమ్మల రామానాయుడు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సుపరిపాలన అందిస్తోందని జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. బుధవారం కల్లూరు మండలం తడకనపల్లె గ్రామంలో రూ.678.50 లక్షల వ్యయంతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లు, రూ.141 లక్షల వ్యయంతో కర్నూలు - అనుగొండ రోడ్డు నుండి దొడ్డిపాడు వరకు నిర్మించిన తారురోడ్డు, రూ. 2250 లక్షలు అంచనా వ్యయంతో రెండు వరసల రహదారిగా వెడల్పు చేసి నిర్మించిన నన్నూరు, చిన్నటేకూరు, కె.నాగలాపురం, గూడూరు, సి.బెళగల్, ఎమ్మిగనూరు రోడ్ ప్రారంభం, రూ.40 లక్షల వ్యయంతో ఎన్‌హెచ్ 40 నుండి నన్నూరు ఎస్సీ కాలనీ చర్చి వరకు చేపట్టనున్న బీటీ రోడ్డు పునర్నిర్మాణం పనులకు జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి వర్యులు నిమ్మల రామానాయుడు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి మంత్రి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే కాకుండా యావత్తు భారతదేశానికి ఒక స్ఫూర్తిదాయకంగా తడకనపల్లి గ్రామం నిలిచిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే ఒక వైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. జిల్లాలో అభివృద్ధిలో భాగంగా ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, ఏపీఈడబ్ల్యూఐడీసీ, ఆర్‌డబ్ల్యూఎస్ తదితర శాఖల ద్వారా 10 నెలల కాలంలోనే 2294 పనులు చేపట్టేందుకు రూ.2014 కోట్లు మంజూరు చేశామన్నారు. ఇందులో కొన్ని పూర్తయ్యాయని, మరికొన్ని పురోగతిలో ఉన్నాయని మంత్రి తెలిపారు. పారిశ్రామిక అభివృద్ధిలో భాగంగా 9 వేల 718 ఎకరాలు సేకరించి ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ హబ్‌ను ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. ఎంఎస్ జైరాజ్ ఇస్పాత్ లిమిటెడ్ కంపెనీ 413.19 ఎకరాల్లో రూ.2938 కోట్ల పెట్టుబడితో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ ప్రారంభానికి సిద్ధంగా ఉందన్నారు. 300 ఎకరాలలో డ్రోన్ కార్పొరేషన్, 1002.36 ఎకరాలలో పీపుల్ టెక్ కంపెనీ ద్వారా సెమీ కండక్టర్, బ్యాటరీ పరిశ్రమ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. రూ.320 కోట్లతో జియో మైసూర్ గోల్డ్ మైనింగ్ పరిశ్రమ ఏర్పాటు అవుతోందన్నారు. రూ.11 కోట్లతో టమాటో ప్రాసెసింగ్ యూనిట్ 77 ఎకరాల్లో ఎమ్మిగనూరులో మెగా టెక్స్టైల్స్ పార్కు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ముచ్చుమర్రి నుండి ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌కు రూ.428 కోట్ల రూపాయలతో నీటి సరఫరా కోసం పైప్‌లైన్ పనులు త్వరలో పూర్తి కానున్నాయన్నారు. గ్రీన్‌కో కంపెనీ ద్వారా 1680 మెగా వాట్ల సామర్థ్యం కలిగిన పంప్డ్ స్టోరేజ్ హైడ్రో పవర్ ప్రాజెక్ట్ త్వరలో ప్రారంభం కానుందన్నారు. 10 నెలల కాలంలోనే 7 వేల హెక్టార్లలో డ్రిప్ ఇరిగేషన్ లక్ష్యం కాగా, 5 వేల 653 హెక్టార్లలో డ్రిప్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. హంద్రీ నీవా ప్రాజెక్టుకు బడ్జెట్‌లో రూ.3 800 కోట్లు కేటాయింపు చేశామన్నారు. రాయలసీమ జిల్లాలకు హంద్రీనీవా ఓ జీవనాడి లాంటిదన్నారు. అలాంటి హంద్రీనీవాకు గత ఐదేళ్ల ప్రభుత్వ పాలనలో ఒక్క రూపాయి ఖర్చు పెట్టలేదన్నారు. మోటర్లకు సంబంధించిన కరెంట్ బిల్లులు గత ప్రభుత్వం చెల్లించలేదన్నారు. కూటమీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మల్యాల దగ్గర నుండి చిట్ట చివరి ప్రాంతం వరకు పెద్ద ఎత్తున పనులు జరుగుతున్నాయన్నారు. పోలవరం బనకచర్ల ప్రాజెక్టు పూర్తయితే రాయలసీమ సస్యశ్యామలం అవుతుందని మంత్రి తెలిపారు.

నీటి సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : నగరపాలక సంస్థలో పనిచేసే నాన్ పబ్లిక్ హెల్త్ వర్కర్లు వేతనాల పెంపు విషయమై, విధులను బహిష్కరించి సమ్మెలోకి వెళ్ళిన నేపథ్యంలో, నగరంలో తాగునీటి సరఫరాకు అంత రాయం ఏర్పడకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తాగునీటి సరఫరా విభాగం సిబ్బంది ఈ నెల 10వ తేదీ నుండి సమ్మెలోకి వెళ్ళారని, అయినప్పటికీ ప్రజలకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటు న్నామ న్నారు. పైప్‌లైన్ జంక్షన్ల వద్ద వాల్ తిప్పితే ఏయే ప్రాంతానికి నీళ్ళు వెళ్తాయో అనేది ప్రత్యామ్నాయ సిబ్బందికి సరైన అవగాహన లేక కాస్తా ఇబ్బంది పడుతున్నట్టు తెలిపారు. సాధ్యమైనంత మెరుగ్గా తాగునీటి సరఫరాకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

సాంప్రదాయ పండుగలతో ఉత్సాహం

విశాలాంధ్ర - ఆదోని : ఆదోని మండలం పెద్ద తుంబలం గ్రామంలో ఏరువాక పౌర్ణమి పండుగను పురస్కరించుకొని నిర్వహించిన సాంప్రదాయక ఎద్దుల ఊరేగింపు ఎంతో ఉత్సాహం వచ్చిందని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అన్నారు. ఏరువాక పున్నమి సందర్భంగా బుధవారం గ్రామానికి విచ్చేసి, గ్రామస్తులు అందరూ ఉత్సాహంగా పాల్గొన్న ఊరేగింపును తిలకించారు. ప్రకృతి పరంగా రైతులకు ఎంతో కీలకమైన పండుగను ప్రజలతో కలిసి జరుపుకోవడం ఆనందదాయకమని ఆయన అన్నారు. గ్రామీణ సాంప్రదాయాలకు చిరునామా లాంటి ఈ కార్యక్రమం, రైతుల కృషి పట్ల మనం చూపాల్సిన గౌరవాన్ని గుర్తు చేస్తుందని సబ్ కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం ఆయన గ్రామ పెద్దలతో, రైతులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు గ్రామంలోని జైన్ టెంపుల్, రామాలయం దేవాలయాలను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శివ రాముడు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఖాశీం, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

భూ రీసర్వేతోనే రైతుల సమస్యల పరిష్కారం

విశాలాంధ్ర - చిప్పగిరి: రైతులకు సంబంధించిన పొలాలలో సమస్యల పరిష్కారమే లక్ష్యంగా భూ రీసర్వే నిర్వహిస్తున్నామని దౌల్తాపురం రెవెన్యూ కార్యదర్శి పెద్దన్న అన్నారు. బుధవారం భూ రీసర్వే రెండవ విడతలో భాగంగా మండల పరిధిలోని దౌల్తాపురం గ్రామమునందు గ్రామ రెవెన్యూ కార్యదర్శి పెద్దన్న ఆధ్వర్యంలో భూ రీసర్వే నిర్వహిస్తున్నారు. ఆయన మాట్లాడుతూ రైతులకు సంబంధించిన పొలాలలో ఎలాంటి సమస్యలకు తావు లేకుండా భూ రీ సర్వే రైతుల సమక్షంలో నిర్వహిస్తున్నమన్నారు. గ్రామ పరిధిలో పొలాలు ఉన్న ప్రతి ఒక్క రైతుకు సమాచారం ఇస్తామన్నారు. గ్రామ రైతులు భూ రీ సర్వేకు తప్పక హాజరు కావాలన్నారు. దేగలహాలు రెవెన్యూ కార్యదర్శి అంజనేయులు, గ్రామ సచివాలయ సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.

చివరి రోజు కిషోరా బాలికల వికాసం

విశాలాంధ్ర -వెల్దుర్తి: మండల కేంద్రంలోని మూడో సచివాలయంలో 8వ అంగన్వాడి సెంటర్ చివరి రోజు కిషోరా వికాసం బాలికల ఘనంగా నిర్వహించారు. కిషోరా ప్రోగ్రాం మే 2 నుంచి జూన్ 10 వరకు ఈ ప్రోగ్రాం నిర్వహిస్తారన్నారు. ఈ ప్రోగ్రాం షెడ్యూల్ ప్రకారంగా వివిధ సెంటర్లో అవగాహన కల్పిస్తారు. కిశోర బాలికలకు పోగ్రామ్ ముఖ్య ఉద్దేశం వేసవికాలంలో బాలికలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు బాలికల అందించాల్సిన విటమిన్ లు పోషక ఆహారాలు తెలియజేస్తామన్నారు. కిషోర్ వికాస బాలికలకు యోగ విన్యాసాల గురించి తెలియజేసి వాటి వల్ల వచ్చే ప్రయోజనాల గురించి వికాస బాలికలకు, బాలులకు, సీడీపీఓ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సరస్వతి,అంగన్వాడి టీచర్ రేణుక, కిషోర్ వికాస బాలికలు, చిన్నపిల్లలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకు రూ.10 వేల కోట్లు బడ్జెట్ విడుదల చేయాలి



విశాలాంధ్ర - ఆస్పరి : జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం రూ.10 వేల కోట్లు బడ్జెట్ విడుదల చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోనే తంగరడోణ మజారా గ్రామమైన తురువగల్లు గ్రామంలో సీపీఐ శాఖ మహాసభను ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య పాల్గొని పార్టీ జెండాను ఎగరవేశారు. అనంతరం ఏర్పాటు చేసిన శాఖ మహాసభలో ఆయన మాట్లాడారు. జిల్లాలో లక్షలాది కుటుంబాలు వలసబోయి జీవిస్తున్నారని, జిల్లా పశ్చిమ ప్రాంతం కరువు కాటకాలకు నిలయముగా మారిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఎన్నికల సమయంలో గత ప్రభుత్వం తీవ్రంగా జిల్లాకు అన్యాయం చేసిందని మేము అధికారములోకి వచ్చిన వెంటనే వేదవతి, గుండ్రేవుల రిజర్వాయర్, ఆర్డీఎస్ కుడి కాలువకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించి పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అనుగుణంగా బడ్జెట్‌లో నిధులు కేటాయించకుండా మొండి చేయి చూపి జిల్లాకు తీవ్రంగా నిరాశపరిచారని విమర్శించారు. అనంతరం సీపీఐ గ్రామ శాఖ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శాఖ కార్యదర్శిగా డి.రామాంజనేయులు, సహాయ కార్యదర్శిగా కె.సురేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి విరూపాక్షి, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య, సీపీఐ కార్యదర్శి రాజశేఖర్, ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి రంగన్న, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రమేష్, డీహెచ్‌పీఎస్ మండల కార్యదర్శి మల్లన్న, సీపీఐ నాయకులు రాముడు, హుసేని, నాగరాజు, నరసప్ప, వెంకటేశు, హనుమన్న, వీరన్న, కృష్ణ, నరసింహులు, ఏఐవైఎఫ్ నాయకులు అంజి, వీరేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ హామీలు ఎప్పుడు నెరవేరుస్తారు : ఆవుల శేఖర్

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ప్రభుత్వం ఎన్నికల ఇచ్చిన హామీల మేరకు సూపర్ సిక్స్ హామీలు ఎప్పుడు నెరవేరుస్తారని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆవుల శేఖర్ ప్రభు త్వాన్ని కోరారు. బుధవారం శివారు లో ఉన్న రాజీవ్ గృహకల్ప శాఖ మహాసభ ఘనంగా నిర్వహిం చారు. ఈ మహాసభకు సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆవుల శేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలో ప్రజలు ధనవంతుల య్యారని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని, ఆదానీ, అంబానీలు ధనవంతులైనంత మాత్రాన దేశం అభివృద్ధి చెందినట్లు కాదన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం నల్లధనం తీసుకొచ్చి దేశంలో ఉన్న ప్రజల అకౌంట్లో రూ.15 లక్షలు వేస్తామని చెప్పి ఇప్పటివరకు ఎవరి అకౌంట్లో చిల్లీ గవ్వ వేయలేదన్నారు. ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఎంత మందికి ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలన్నారు. పేద ప్రజలకు పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు స్థలం, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు స్థలం ఇస్తామన్నటువంటి చంద్రబాబు నాయుడు ఇప్పటివరకు వాటిని ఏమాత్రం ఇవ్వలేదన్నారు. రాజీవ్ గృహకల్ప సంబంధించి మంత్రులని కలిసినప్పటికీ ఇప్పటి వరకు స్పందించక పోవడం సిగ్గు చేటని, తక్షణమే రాజీవ్ గృహకల్పలో మౌలిక వస్తువులు కల్పించి వారికి పక్కా ప్రణాళికగా సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు పి.గోవిందు, నగర సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు, నగర కార్యవర్గ సభ్యులు నాగరాజు, సోమన్న, నగర నాయకురాలు రబియా, ప్రజానాట్యమండలి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక: రాజీవ్ గృహకల్ప నూతన శాఖను ఎన్నుకోవడం జరిగింది. శాఖ కార్యదర్శిగా ఆంజనేయులు, సహాయ కార్యదర్శులు మహమ్మద్ షా, సమితి సభ్యులుగా ఎన్.పద్మావతి, అచ్చమ్మ, లక్ష్మి, రేవతి మరి కొంతమందిని ఎన్నుకున్నారు.

నాగనాథనహల్లి గ్రామంలో ఘనంగా మహాసభలు



విశాలాంధ్ర - ఆదోని రూరల్: ఆదోని మండలం నాగనాథన హల్లి గ్రామంలో సీపీఐ శాఖ మహాసభలను బుధవారం ఘనంగా ఏర్పాటు చేసుకోవడం జరిగింది. మహా సభలకు ముందు పార్టీ పతాకాన్ని సీనియర్ నాయకులు సిద్దలింగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అజయ్ బాబు, మండల కార్యదర్శి కల్లుబావి రాజు, గ్రామ నాయకులు శ్రీనివాసులు, గాది లింగ, కారెప్ప, వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారత గడ్డపై సిపిఐ పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి అవుతుందని స్వాతంత్ర పోరాటంలో అనేకమంది ప్రాణాలర్పించిన త్యాగాలు చేసి దేశ స్వాతంత్రపు పోరాటంలో పాల్గొన్న చరిత్ర కమ్యూనిస్టులకు ఉన్నదన్నారు. అధికారంలో ఉన్న గత ప్రభుత్వాలు ప్రస్తుత పాలకులు బడా కార్పొరేట్ శక్తులకు తొత్తులుగా మారి దేశ సంపాదనంతా ఆదాని, అంబానీ లాంటి కుబేరులకు కట్టబెట్టి అన్ని వర్గాలు ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని విమర్శించారు. ఒకవైపు నిరుద్యోగం పెరుగుతూ మరోవైపు నిత్యవసర వస్తువులు అందుబాటులో లేక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. రాష్ట్రంలో ఏడాది క్రితం ఏర్పడిన కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరిస్తున్నదని రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించకుండా సరైన ఎరువులు, నాణ్యమైన విత్తనాలు, అందించడంలో విఫలమవుతున్నారని ఆగ్రహావ్యక్తం చేశారు.

సీపీఐ శాఖ మహాసభ విజయవంతం

విశాలాంధ్ర - కోడుమూరు : సీపీఐ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు పట్టణంలోని ఇంద్రజిత్ గుప్తా నగర్ కాలనీలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు సీపీఐ శాఖ మహాసభ విజయవంతంగా నిర్వహించారు. కాలనీలో బుధవారం గుప్తా నగర్ కాలనీ వాసులైన సీపీఐ జిల్లా సమితి సభ్యురాలు సులోచనమ్మ అధ్యక్షతన జరిగిన సీపీఐ శాఖ మహాసభను పురస్కరించుకొని కాలనీలోని సచివాలయం నుంచి ఇంద్రజిత్ గుప్తా నగర్ శాఖ సీపీఐ కార్యకర్తలు, మహిళలు పెద్దఎత్తున ప్రదర్శన చేపట్టారు. ముఖ్య అతిథులుగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జి నాయకులు బి.కృష్ణ తోపాటు మండల కార్యదర్శి బి.రాజు, ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఎం.చిన్నరాముడు, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రంగస్వామిలు హాజరయ్యారు. కాలనీ వాసులు ఆ ప్రాంతాన్ని ఎర్ర తోరణాలతో అలంకరించి, ఎర్రజెండాలతో ప్రదర్శన నిర్వహించారు. ఇంద్ర గుప్తా నగర్ కాలనీకి సంబంధించిన నూతన కమిటీని ఎన్ను కున్నారు. శాఖ కార్యదర్శిగా సులోచనమ్మ, సహాయ కార్యదర్శిగా రుక్మాంగదరెడ్డి, బాలమ్మ, శాఖ సమితి సభ్యులుగా రాజు, రజియాబి, మహాదేవి, సుంకమ్మ, కోటకొండ వెంకటలక్ష్మి, ఈరమ్మ తోపాటు 9మందితో నూతన శాఖ కమిటీని ఎన్నుకున్నారు.ఇంద్రజిత్ గుప్త నగర్ కాలనీవాసులు ఈశ్వరాచారి, వెంకటేష్,బండి గోవిందు, సుధీర్, ఆటో రంగస్వామి, వలిఅంజనమ్మ, పాతిమాభి, హేమలత, సుజాత పాల్గొన్నారు.

వ్యవసాయ రుణాలపై అవగాహన

విశాలాంధ్ర-గోనెగండ్ల: వ్యవసాయ ఋణాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా చీఫ్ మేనేజర్ టి.నరేష్ బాబు, డ్యూపీటి మేనేజర్ కౌసల్య, ఫీల్డ్ ఆఫీసర్లు జాకబ్,మధుమనోహర్, రాజు కూమార్, వంశీ, హాజరు అయ్యారు. ఈ సందర్భంగా చీఫ్ మేనేజర్ టి.నరేష్ బాబు మాట్లాడుతూ బ్యాంకులో సకాలంలో క్రాఫ్ లోన్ రీన్వల్ చేసుకోవాలని సూచించారు. కొత్త క్రాఫ్ లోన్‌లు, మార్టిగేజ్ లోన్, పొదుపు రుణాలు, స్వయం సిద్ధ రుణాలు, వ్యాపార రుణాల పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శివ, శంకర్, సద్దాం, ఉమర్, అక్బర్, బ్యాంకు బీసీలు ప్రతాప్,నరసన్న విఓఏలు, రైతులు, ఎస్.రహుమ్‌తుల్లా, టామాట ఉసేన్, రైతులు పాల్గొన్నారు.

నూతన తహశీల్దార్‌గా వెంకటేష్ నాయక్

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు మండల నూతన తహశీల్దార్‌గా వెంకటేష్ నాయక్ బుధవారం బాధ్యత స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న తహశీల్దార్ కె.రామాంజనేయులు బదిలీపై దేవనకొండ మండలానికి వెళ్ళడంతో వెంకటేష్ నాయక్‌ను గూడూరుకు బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా బాధ్యత స్వీకరించిన తహశీల్దార్ వెంకటేష్ నాయక్ కార్యాలయ సిబ్బంది పూల మాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. డీటీ ధనుంజయ రెడ్డి, సర్వే డీటీ లోకేశ్వర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ కె.రాఘవేంద్ర రెడ్డి, వీఆర్వోలు జయరాముడు, రేణుక తదితరులు ఉన్నారు.

ఇళ్ల స్థలాలను పరిశీలించిన సబ్ కలెక్టర్

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల పరిధిలోని కల్లుకుంట గ్రామ ప్రధాన రహదారి వెంబడి అభ్యంతరం లేని ఇళ్ల స్థలాలను బుధవారం ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మండల తహసీల్దార్ గీతా ప్రియదర్శినితో కలిసి పరిశీలించారు. నిరుపేద కుటుంబాలకు చెందిన 17 మంది ఇక్కడ ఇళ్ల పట్టాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో భాగంగా సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అక్కడ దరఖాస్తు దారులు వేసుకున్న గుడిసెలను పరిశీలించారు. అనంతరం బాధితులతో మాట్లాడారు. విచారణ చేసి తగు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఆర్ఐ జెర్మియా, వీఆర్వో నరసప్ప, బాధితులు పాల్గొన్నారు.

ఫ్యాన్‌లు ఏర్పాటు చేయడం అభినందనీయం

విశాలాంధ్ర - కర్నూల్ ఎడ్యుకేషన్ : సిల్వర్ జూబ్లీ డిగ్రీ కాలేజ్ నందు ఉపాధ్యాయుల బదిలీల కౌన్సిలింగ్‌లో ఉక్కపోతతో, అసౌకర్యంగా ఉండటంతో ఎస్టీయూ కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఫ్యాన్లను ఏర్పాటు చేసినందుకు జిల్లా విద్యాశాఖ అధికారి శ్యాముల్ పాల్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ గోకారి టీకే జనార్ధన్ అజాంబెగ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.సుంకన్న బి.నాగరాజు రాష్ట్ర మాజీ అధ్యక్షుడు ఇ.షణ్ముర్తి సీనియర్ నాయకులు శ్రీధర్, నాగరాజు, హుస్సేన్ మియా, మూర్తుజ వలి, రాఘవేంద్ర, నారాయణ, అనుమంతు, వెంకట్రాముడు, శివ, తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - క్రిష్ణగిరి: ఖరీఫ్ సీజన్‌లో ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పత్తికొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ నబిసాహెబ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఆలంకొండ గ్రామంలో సబ్సిడీ వేరుశనగ విత్తనాలు పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల శ్రేయస్సు ముఖ్యంగా పని చేస్తుందన్నారు. ఖరీఫ్ సీజన్లో రైతులకు కావలసిన సబ్సిడీ విత్తనాలు, ఎరువులను అందిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని రైతన్న మేలుకోరే ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యవసాయానికి సంబంధించి పనిముట్లు సబ్సిడీతో అందించారన్నారు. రైతులకు సరైన వేళలో వ్యవసాయానికి విద్యుత్తును అందించి సబ్సిడీతో కరెంటు మెటీరియల్ ఇస్తున్నారన్నారు. నీటి సంఘం చైర్మన్లు బిల్లా వెంకటేశ్వర్లు, బాల శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుకే సాధ్యం : కేడీసీసీ చైర్మన్

విశాలాంధ్ర - సి.బెళగల్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు. బుధవారం మండలంలో వివిధ అభివృద్ధి పనులకు భూమి పూజ కార్యక్రమాల్లో పాల్గొనడానికి ఎమ్మెల్యేతో కలిసి ఇటీవలనే జిల్లా కేడీసీసీ బ్యాంకు చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టి తొలిసారి నియోజకవర్గానికి వస్తున్న డి.విష్ణువర్ధన్ రెడ్డికి గూడూరు మండలం నాగలాపురం గ్రామం నుంచి పెంచికలపాడు, గుడిపాడు, గూడూరు, జూలకల్, పోలకల్, సి.బెళగల్, పలుకుదొడ్డి గ్రామాల ప్రజలు బాణసంచా పేలుస్తూ పూల వర్షం కురిపించారు. మండల కేంద్రమైన సి.బెళగల్ నుండి పలుకు దొడ్డి గ్రామం, అక్కడి నుండి సంఘాల వరకు మొత్తం రూ.3 కోట్ల నిధులతో చేపడుతున్న బీటీ రోడ్డు నిర్మాణానికి అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు రూ.90 లక్షల జల జీవన్ మిషన్ నిధులను వాటర్ ట్యాంక్ నిర్మాణానికి విడుదల చేయించి, ప్రజల దాహార్తి తీర్చడానికి ట్యాంక్ నిర్మాణానికి ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, కేడీసీసీ బ్యాంకు చైర్మన్ డి.విష్ణువర్ధన్ రెడ్డి బుధవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకే సాధ్యమన్నారు. ఏడాది పాలనలోనే సీసీ రోడ్లు, డ్రైనేజీలు తదితర అభివృద్ధి పథకాల నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. అనంతరం జిల్లా కేడీసీసీ బ్యాంకు చైర్మన్ డి.విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసీపీ పరిపాలనలో దౌర్జన్యాలు, దోపిడీలు తప్ప ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదన్నారు. కోడుమూరు నియోజకవర్గంలో ఏదైనా అభివృద్ధి జరిగిందంటే టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు మాత్రమేనన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. అవి చేశాం, ఇవి చేశామని ప్రజలను మోసం చేయడంతోనే రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు వారికి సరైన గుణపాఠం చెప్పారన్నారు. రాబోయే నాలుగేళ్ల కాలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో ఎమ్మెల్యే బొగుల దస్తగిరితో కలిసి కోడుమూరు నియోజకవర్గం, సి.బెళగల్ మండలాన్ని ఆదర్శ మండలంగా అభివృద్ధి పథంలో నడిపిస్తామని విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు సి.బెళగల్ ఎంపీడీవో రాణెమ్మ, తదితర అన్ని శాఖల అధికారులతో పాటు టీడీపీ నాయకులు మండల కన్వీనర్ చంద్రశేఖర్, పోలకల్ చిన్న తిమ్మప్ప, ఎంపీటీసీ వీరన్న గౌడ్, బాలాజీ వెంకటేష్, ధనుంజయ, పోలకల్ అమర్, కృష్ణదొడ్డి గోకారి, డిష్ వెంకటేష్, తిమ్మందొడ్డి సూరి ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నగర సమగ్ర అభివృద్ధికి నిధులు కేటాయించాలి : సీపీఐ

విశాలాంధ్ర - కర్నూలు : నగరంలోని 16 వార్డులోని స్వామి రెడ్డి నగర్ శాఖ మహాసభలు బుధవారం నిర్వహించారు. మొదటగా వినాయక గుడి దగ్గర సీపీఐ అరుణ పతకని సీపీఐ జిల్లా సీనియర్ నాయకులు కె.జగ న్నాథం ఆవిష్కరణ చేశాడు అనంతరం ర్యాలీగా బయలుదేరి సామిరెడ్డి నగర్‌లో బహిరంగ సభ నిర్వహించారు. కార్యవర్గ సభ్యులు బీసన్న అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మునెప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు కె.జగన్నాథం మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో పెండింగ్‌లో ఉన్న నీటి పారుదల ప్రాజెక్టులకు నిధులు కేటాయించి ప్రాజెక్టులను పూర్తి చేయాలన్నారు. సీపీఐ నగర సహాయ కార్యదర్శులు సి.మహేష్ డి.శ్రీనివాసరావు నగర కార్యవర్గ సభ్యులు అన్వర్ బాష వి.నాగ రాజు, భద్ర కుమార్, ఏపీ మహిళా సమాఖ్య జిల్లా అధ్య క్షులు గిడ్డమ్మ, నాయకురాలు కోటమ్మ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు, నగర అధ్యక్షులు నాగరాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, జిల్లా సహాయ కార్యదర్శి శరత్ కుమార్, ఏఐటీయూసీ నగర సహాయ కార్యదర్శి టి.రామాంజ నేయులు, స్వామిరెడ్డి శాఖ కార్యదర్శి రామాంజనేయులు గౌడ్, నాయకులు శివాజీ తదితరులు పాల్గొన్నారు.

శాశ్వత మంచినీరు అందిస్తాం



విశాలాంధ్ర-గూడూరు: కోడుమూరు నియోజవర్గంలోని ప్రజలందరికీ శాశ్వత మంచి నీటిని అందిస్తామని డిసిసిబి చైర్మన్ డి.విష్ణువర్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు. గుడిపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి హాజరైన డి విష్ణువర్ధన్ రెడ్డికి టీడీపీ నేతలు పూలమాలతో ఘన స్వాగతం పలికారు. టీడీపీ నేతలతో కలిసి విష్ణువర్ధన్ రెడ్డి ఆర్వో మినరల్ ప్లాంట్‌ను ప్రారంభించారు. డి.విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా గుడిపాడు గ్రామంలో మంచినీరు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో మంచి నీటిని అందించేందుకు టీడీపీ ప్రభుత్వం రూ. 8 లక్షల నిధులతో మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మించి శాశ్వత మంచినీరు అందించిందని గుర్తు చేశారు. మండల కన్వీనర్ జె.సురేష్, గూడూరు పట్టణ కన్వీనర్ కె.రామంజనేయులు, సాగినీటి సంఘం అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి, నేతలు రేమట సురేష్, గోపాల్ రెడ్డి, పిచ్చిలపేట ఎంపిటిసి మద్దిలేటి, సర్పంచ్ ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

శ్రీకృష్ణదేవరాయల పట్టాభిషేక మహోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి



విశాలాంధ్ర - కర్నూలు సిటీ : జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం కర్నూలుకు విచ్చేసిన జిల్లా ఇంఛార్జీ మంత్రి, రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖా మంత్రి నిమ్మల రామా నాయుడును శ్రీకృష్ణదేవ రాయల పట్టాభిషేక మహోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని కర్నూలు నగర బలిజ సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు బుధవారంప్రభుత్వ అతిథి గృహంలో అధ్యక్షుడు గాండ్ల లక్ష్మన్న, ప్రధాన కార్యదర్శి మండ్లెం రవికుమార్, ప్రధాన సలహాదారులు గాజుల వెంకట విజయభాస్కర్, సింగంశెట్టి సోమశేఖర్, సుంకర ఆంజనేయులు, ఉపాధ్యక్షులు తుమ్మలశెట్టి ఈశ్వర్ కుమార్, ప్రకాశ్ బాబు తదితరులు జిల్లా ఇంచార్జి మంత్రికి వినతిపత్రం అందజేశారు. ఆగష్టు 7వ తేదీ జరగబోయే శ్రీకృష్ణదేవరాయల పట్టాభిషేక మహోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల జాబితాలో చేర్చాలని, ఇక నుండి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకృష్ణదేవరాయల పట్టాభిషేక మహోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఆగష్టు 7న రాష్ట్ర పండుగగా నిర్వహించాలని అభ్యర్థించారు. సానుకూలంగా స్పందించిన మంత్రికి కర్నూలు నగర బలిజ సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలియజేసి, మంత్రిని శాలువా పుష్పగుచ్చంతో సత్కరించి జ్ఞాపికను అందజేసారు.

మరిన్ని వార్తలు E-PAPERలో..

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, గురువారం 12, జూన్ 2025

కూటమి ప్రభుత్వంతో బీసీల అభివృద్ధి

విశాలాంధ్ర – ఆత్మకూరు టౌన్ : ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నామినేటెడ్ పదవులలో బీసీలకు తగిన గుర్తింపునిచ్చిందని జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ చైర్మన్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, టీడీపీ బీసీ సాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి వై.నాగేశ్వరావు యాదవ్ అన్నారు. ఆత్మకూరు పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో బీసీ సంఘము ఆధ్వర్యంలో నాయకులు బుధవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్.రఘు రాముడు యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వేంపేట రాంబాబు, నియోజకవర్గ అధ్యక్షుడు వెంకటస్వామి గౌడ్, ప్రధాన కార్యదర్శి బాల స్వామి యాదవ్, గౌరవ అధ్యక్షులు రామకృష్ణ, యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అయ్యన్న యాదవ్ లు మాట్లాడుతూ నాగేశ్వరరావు టిడిపికి ఎన్నో ఏండ్ల ఎనలేని కృషి చేసారని, ప్యాపిలి జడ్పిటిసిగా ప్రజలకు సేవలు అందించారని, టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా, ఆంధ్రప్రదేశ్ గొర్ల, మేకల సహకార సంఘం రాష్ట్ర అధ్యక్షుడుగా రెండు పర్యాయాలు నాగేశ్వరావు యాదవ్ చేసిన సేవలను గుర్తించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మార్కుఫెడ్ సొసైటీ చైర్మన్‌గా నియమించడం సంతోషదాయకమని, ఈయన మరెన్నో ఉన్నత పదవులు పొంది ప్రజలకు ఎనలేని సేవలు అందించాలని కోరారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈనెల 15వ తేదీన చైర్మన్‌గా తాను పదవీ బాధ్యతలు చేపట్టే సందర్భంగా నంద్యాలలోని మార్కెట్ యార్డు నందు ప్రమాణస్వీకారోత్సవ మహోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్ మేనేజర్, బీసీ నాయకులు వీరన్న, శ్రీహరి, పెద్దన్న, వెంకట్ రమణ, పెద్ద నాగన్న, కురుకుంద వెంకటేశ్వర్లు, నాగరాజు, డీలర్ రమణ, ఎల్లప్ప, నారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సిమ్మింగ్‌లో గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్ పంపిణీ

విశాలాంధ్ర – కర్నూలుఎడ్యుకేషన్ : జిల్లా స్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఆశోక ఉమెన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం నాడు కర్నూలు నగరంలోని అశోకా ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ ఆథారిటీ డిస్ట్రిక్ట్ స్విమ్మింగ్ అసోసియేషన్‌ల సంయుక్త సహకారంతో నిర్వహించిన కర్నూలు జిల్లా స్థాయి స్విమ్మింగ్ కాంపిటీషన్స్ ఘనంగా జరిగాయి. క్రీడా రంగంలో యువత ప్రతిభను ప్రోత్స హించేందుకు ఆశోక ఉమెన్స్ ఇంజినీరింగ్ కళాశాల తన వేదికను అందించి, జిల్లా స్థాయి స్విమ్మింగ్ పోటీలను అత్యుత్తమంగా నిర్వహించింది. ఈ పోటీలను ఆశోక ఫౌండేషన్, జిల్లా క్రీడా శాఖ, కర్నూలు జిల్లా అక్విటిక్ అసోసియేషన్ కలిసి నిర్వహించారు. ఈ పోటీల్లో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన 180 మంది విద్యార్థులు పాల్గొన్నారు, 100 మీటర్లు, 500 మీటర్ల ఫ్రీ స్టైల్, బ్యాక్ స్ట్రోక్, బ్రెస్ట్ స్ట్రోక్, బటర్ ఫ్లై ఈవెంట్లు నిర్వహించ బడ్డాయి. విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ ఉత్సాహంగా పోటీ పడ్డారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా క్రీడాభివృద్ధి అధికారి బీ, భూపతి రావు మాట్లాడుతూ స్విమ్మింగ్ కేవలం ఒక క్రీడ మాత్రమే కాదు, ఇది ఆరోగ్యాన్ని పెంపొందించే సాధనం, ఇలాంటి పోటీలు విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, రాష్ట్రం, దేశ స్థాయిలో పోటీ చేసేందుకు మార్గం చూపు తాయి. మక్కువతో సాధన చేస్తే, తప్పక జాతీయ స్థాయికి వెళ్తారని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమానికి మరింత విలువను చేకూర్చుతూ, ఆశోక ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆర్.నవీన్, సీఈఓ డా.హరీష్ కృష్ణ పాల్గొన్నారు. వారు తమ ఉపన్యాసంతో విద్యార్థులను ఉత్సాహ పరిచారు. క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి, లక్ష్య సాధనకు ఎంతగానో సహకరిస్తాయని వారు వివరించారు. అక్విటిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నరసింహ చారి, ప్రధాన కార్యదర్శి రాము యాదవ్, సిమ్మింగ్ కోచ్ నటరాజ రావు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేసిన అనంతరం ఫిజికల్ డైరెక్టర్ జయలక్ష్మి, ఫౌండేషన్ సభ్యులు, వాలంటీర్స్, క్రీడాకారుల తల్లిదండ్రులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి విరాళం

విశాలాంధ్ర బ్యూరో – నంద్యాల: పట్టణం రైతు నగరంలోని గోరంట్ల చిన్న రంగమ్మ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమానికి శ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాల డైరెక్టర్ పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి కుర్చీలను విరాళంగా అందించారు. పెద్దిరెడ్డి షేక్షావలిరెడ్డి పుట్టినరోజు సందర్భంగా వృద్ధాశ్రమానికి తన వంతు చేయూత అందించారు. రూ.15 వేల విలువైన కుర్చీలను వృద్ధుల కోసం అందించారు. ఆయన మాట్లాడుతూ జన్మదిన వేడుకల కోసం డబ్బులు వెచ్చించడం కంటే పలువురికి సేవ చేయడంలోనే సంతోషాన్ని కలిగిస్తుందని, అందు కోసం నా జన్మదిన రోజున వృద్ధాశ్రమానికి సహకారాన్ని అందించానని తెలిపారు. వృద్ధాశ్రమానికి ఆసరాగా నిలిచిన పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డిని ఆశ్రమ నిర్వాహకులు అభినందించారు.

ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర – కోడుమూరు : పట్టణంలోని ఎరువుల దుకాణాలలో మండల వ్యవసాయ అధికారి ఎన్.రవిప్రకాష్ గౌడ్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. బుధవారం ఉదయం ఆయన పట్టణంలోని స్థానిక షణ్ముఖ ట్రేడర్స్,మన గ్రోమోర్ సెంటర్ ఎరువుల దుకాణాలలో తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో భాగంగా 5రకాల పత్తి విత్తన నమూనాలను సేకరించి, నాణ్యత ప్రమాణాలను పరీక్షించుట కోసం అమరావతి సీడ్ టెస్టింగ్ లాబోరేటరీ కు పంపించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏవో రవి ప్రకాష్ మాట్లాడుతూ ప్రతి రైతు కూడా విత్తనం తీసుకున్న తర్వాత బిల్లు తీసుకొని జాగ్రత్తగా ఉంచుకొని పంట నమోదు సమయంలో వ్యవసాయ సిబ్బందికి చూపించాలన్నారు. బిల్లులు కల్గిన వారికి మాత్రమే పంట నమోదు చేయనున్నట్లు తెలిపారు. ఈ నియమం పత్తి సాగు చేసిన రైతులకు మాత్రమేనని వెల్లడించారు. డీలర్లు అన్ని రకాల విత్తనాలను మొలక శాతం చూసిన తర్వాతనే రైతులకు విక్రయించాలని కోరారు.

అభివృద్ధి ధ్యేయంగా టీడీపీ పాలన : ఎమ్మెల్యే

విశాలాంధ్ర– పత్తికొండ: అభివృద్ధి ధ్యేయంగా టీడీపీ పాలన సాగిస్తుందని ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు అన్నారు. బుధవారం మండలంలోని దూదేకొండ గ్రామంలో ప్రజల తాగునీటి కోసం 78 లక్షలతో ఏర్పాటుచేసిన ఇంటింటికి కులాయి పథకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలో ప్రతి గ్రామానికి ఇంటింటికి కొలాయి పథకాన్ని అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. పట్టణంలోని మార్కెట్ యార్డ్ వెనుక నిర్మించిన సీసీ రహదారి, శారద వృద్ధాశ్రమం వద్ద నిర్మించిన సీసీ రహదారులను ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదికే ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణాలను పూర్తి చేసి అభివృద్ధికి బాటలు వేయడం జరిగిందన్నారు. ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి తీరుతామన్నారు. టీడీపీ నాయకులు సాంబ శివారెడ్డి, తుగ్గలి నాగేంద్ర, బత్తిన లోకనాథ్, ఆర్డీవో భరత్ నాయక్ పీఆర్ డీఈ శేషయ్య, ఆర్ అండ్ బీ డీఈ శివ రుద్ర కుమార్ పాల్గొన్నారు.

యోగాంధ్రపై పకడ్బందీగా ఏర్పాట్లు చేయండి

విశాలాంధ్ర – కొలిమిగుండ్ల : ఈనెల 13న మండలంలోని బెలుం గుహల నందు నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమం జయప్రదం అయ్యేలా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని మండల స్థాయి అధికారులను డోన్ ఆర్డిఓ నరసింహులు ఆదేశించారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ భవనం నందు టూరిజం శాఖ పిడి సత్యనారాయణ, డోన్ డిఎల్‌డి ఓ నరసింహారెడ్డి తదితరులతో కలిసి మండల అధికారులతో యోగాంధ్ర కార్యక్రమం ఏర్పాట్లపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ఆర్డీవో మాట్లాడుతూ ఈనెల 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ప్రజల్లో యోగాపై అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర ను నిర్వహిస్తున్నదన్నారు. బెలుం గుహలు నందు నిర్వహించే యోగంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గారు పాల్గొంటారని తెలిపారు. మండల శాఖ అధికారులందరూ సమన్వయంతో పనిచేస్తూ కార్యక్రమాన్ని జయప్రదం అయ్యేలా చూడాలని తెలిపారు. ఆయా శాఖ అధికారులు సిబ్బంది ప్రజలు యోగేంద్ర కార్యక్రమానికి వచ్చేలా ఏర్పాట్లు చేయాలన్నారు. సమీక్ష సమావేశంలో తహాశీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

దేవస్థానం అభివృద్ధికి సహకారాలు అందిస్తా

విశాలాంధ్ర బ్యూరో – నంద్యాల : నంద్యాల పట్టణంలోని ప్రధమ నంది దేవస్థానం నవ నందులలో మొదటిదని, ప్రధమనంది దేవస్థానం అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. దేవస్థానానికి విచ్చేసిన మంత్రి ఫరూక్ కు ఆలయ అధికారులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ప్రధమనందీశ్వరునికి మంత్రి ఫరూక్, ఫిరోజ్ ఇతర అతిథులు అభిషేకం నిర్వహించి పూజలు చేసారు. అనంతరం దేవస్థానం ఆవరణంలో కొత్తగా నిర్మిస్తున్న వంటశాలకు శంకుస్థాపన, అలాగే నూతన బోర్వెల్, అసంపూర్తిగా ఉన్న గదుల నిర్మాణానికి పూజా కార్యక్రమాలను మంత్రి ఫరూక్ నిర్వహించారు. ఆలయ అధికారి రామానుజన్,ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు చలం బాబు, కౌన్సిలర్లు శ్యాంసుందర్ లాల్, శ్రీదేవి, కమిషనర్ నిరంజన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ దాస్ దేవస్థానం మాజీ చైర్మన్ ప్రసాద్, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్ గుప్తా, దేవస్థానం అభివృద్ధి కమిటీసభ్యులు రామశివారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి రజనీకాంత్ రెడ్డి, కృష్ణారెడ్డి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పచ్చిరొట్టె ఎరువులతో భూసారం పెంచుకోండి

విశాలాంధ్ర – పెద్దకడబూరు: భూసారం పెంచుకొనుటకు పచ్చిరొట్ట ఎరువులతో సేంద్రియ కర్బనం పెంచుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి రైతులకు సూచించారు. బుధవారం మండల పరిధిలోని హనుమాపురం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి వరప్రసాద్ ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు చిరుధాన్యాలను సాగు చేసుకోవాలని ఐఐఎంఆర్ శాస్త్రవేత్త సంగప్ప సూచించారు. ప్రత్తి విత్తనాలను విత్తుకునేటప్పుడు విత్తన శుద్ధి చేసుకోవాలని, ప్రత్తిలో ఎరువుల యాజమాన్యం, కలుపు యాజమాన్యం, చీడపీడల యాజమాన్యం, అధిక సాంద్రత పద్ధతులో విత్తుకోవడం వలన కలిగే ప్రయోజనాలను కేవీకే సమన్వయ కర్త డాక్టర్ రాఘవేంద్ర చౌదరి రైతులకు సూచించారు. రైతులు వ్యవసాయంలో ఆధునిక సాంకేతికను వాడుకొని ఖర్చు తగ్గించుకొని అధిక లాభాలు పొందాలని ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త కిషోర్ కుమార్ అన్నారు. వివిధ రకాల పంటల్లో సరైన మోతాదులో సూచించిన మేరకే ఎరువులు, పురుగు మందులను వాడుకోవాలని మండల వ్యవసాయ అధికారి వరప్రసాద్ తెలిపారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించడానికి మేలైన యాజమాన్య పద్ధతులపై ఆత్మ బీటీఎం మారుతి యశ్వంత్ వివరించారు. డాక్టర్ నిరంజన్ రెడ్డి, సహాయ వ్యవసాయ సంచాలకులు ఖాద్రి, ఇఫ్కో అధికారి మహేష్, గ్రామ వ్యవసాయ సహాయకులు రాహుల్, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

బడిబాట బంగారు బాట

విశాలాంధ్ర – బనగానపల్లె: పిల్లలకు బడిబాట బంగారు బాటని జేకేఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బ్రహ్మానంద చారి పేర్కొన్నారు. మండలం పరిధిలోని పలుకూరు గ్రామంలో జేకేఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జేఎస్ఎస్ బ్రహ్మానంద చారి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ పాఠశాలనందు బడిబాట విశిష్టతపై మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలకు బడిబాటే బంగారు బాటని మీరు మీ పిల్లలను చదివిస్తే మీరు ఆస్తులు ఇచ్చిన దాని కంటే ఎక్కువ అని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చదువును అభ్యసించాలన్నారు. అనంతరం కరపత్రాలు విడుదల చేశారు. చంద్రశేఖర్ ఆచారి, శ్రీనివాస్ యాదవ్, మెడికల్ స్టోర్ మద్దయ్య, సుబ్బయ్య, నరేష్, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మిగులు సీట్ల భర్తీకి దరఖాస్తులు

విశాలాంధ్ర – రుద్రవరం : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో మిగులు సీట్ల భర్తీకి గాను దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని ప్రిన్సిపల్ నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం ఆయన తెలిపిన వివరాల మేరకు ఆదర్శ పాఠశాలలో 6, 7,8,9 , మొదటి సంవత్సరం ఇంటర్ మీడియట్‌లో మిగులు సీట్ల ప్రవేశాలకు నోటిఫికేషన్‌ను విద్యాశాఖ విడుదల చేయడం జరిగిందన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థిని విద్యార్థులు 6,7,8,9, ఇంటర్‌లో ప్రవేశానికి ఈ నెల 20వ తేదీ లోపు తప్పనిసరిగా ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అప్లై చేసిన తర్వాత దరఖాస్తును పాఠశాలలో అందజేయాలన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈనెల 23న ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. మరిన్ని వివరాల కొరకు పాఠశాల సిబ్బందిని సంప్రదించాలని అన్నారు.

దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాసం

విశాలాంధ్ర – శిరివెళ్ల : మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో గల శ్రీ వీరభద్ర చెన్నకేశవ శివాలయంలో దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం అత్యంత ఆధ్యాత్మిక వైభవంగా బుదవారం నాడు నిర్వహించారు.వేద పండితులు అర్చకులు గ్రామ పెద్దలు స్త్రీ శిశు సంక్షేమ శాఖ గ్రామీణ సిబ్బంది మహిళా పోలీసులు తదితరుల ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాస కార్య క్రమానికి చిన్నారులు సుమారు 60మంది హాజరయ్యారు. అభం శుభం తెలియని అక్షరాలు నేర్పించుకోవాలన్న సదుద్దేశంతో తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు తమ చిన్నారులను సామూహిక అక్షరాభ్యాస కార్య క్రమానికి తీసుకొని వచ్చి ఆధ్యాత్మిక వైభవంగా నిర్వహించిన కార్య క్రమంలో పాల్గొన్నారు. హిందూ ధర్మంతగ్గి నైతిక విలువలు అంత రించిపోతూ ఆధ్యాత్మికతను మరిచిపోతున్న నేటి సమాజంలో దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ వారు నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలను శిరివెళ్ల మండలం కోటపాడు గ్రామంలో దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ మండల ధర్మ ప్రచారక్ అన్నెం నాగమల్లేశ్వర రెడ్డి నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. తమ చిన్నారులు విద్యా బుద్ధులు నేర్చుకొని ప్రయోజకులు కావాలని దేశం గర్వించదగ్గ పౌరులుగా ఎదగాలని జీవితాంతం మంచి తెలివితేటలతో జ్ఞానో దయంతో ఉత్తమ పౌరులుగా వర్ధిల్లాలని అర్చకులు ప్రసాద శర్మ ఆశీర్వ దించారు. సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ వారి సహకారంతో అన్నెం నాగమల్లేశ్వరరెడ్డి చిన్నారులకు పలకలు బలపాలు ఇతర విద్యా సామాగ్రి అందించి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిష్ గోపాల్, రామ సుబ్బారెడ్డి, రమణ, సుబ్బరాయుడు స్వామి, అన్నెం సుధాకర్ రెడ్డి, అన్నెం నాగేశ్వర్ రెడ్డి, పూజారి ప్రసాద్, మహేష్ పాల్గొన్నారు.

ఘనంగా ఏరువాక పౌర్ణమి సంబరాలు

విశాలాంధ్ర – ఆళ్లగడ్డ : రైతులు శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు ఇస్తున్న సూచనలు, సలహాలు పాటిస్తూ మెరుగైన దిగుబడి సాధిస్తూ పెట్టుబడిని తగ్గించే విధంగా కృషి చేయాలని వ్యవసాయ అధికారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. మండ లంలోని కొండపల్లి గ్రామంలో బుధవారం ఏరువాక పౌర్ణమి కార్యక్రమాన్ని రైతులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు ఎద్దులకు, నాగలికి పూజలు నిర్వహించి వ్యవసాయ పనులు ప్రారంభించారు. సకాలంలో వర్షాలు కురిసి రైతులంతా ఆనందంగా ఉండాలని కోరుతూ ఏరువాక పౌర్ణమిని జరుపుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ శీలం హరికుమార్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పని చేస్తున్నదన్నారు. ఈ సంవత్సరం వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండి రైతులు అధిక దిగు బడులను సాధించాలని ఆకాంక్షించారు. ఏఈఓలు, వీపీఏలు పాల్గొన్నారు.

జనాభా నిర్వహణ విధానంపై ప్రజాభిప్రాయ సేకరణ

విశాలాంధ్ర – ఆస్పరి: జనాభా నిర్వహణ విధానంపై ప్రజలను భాగస్వామ్యం చేసేందుకు క్యూఆర్ కోడ్ విధానం ద్వారా ప్రజాభిప్రాయ సేకరణను పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో గీతా వాణి తెలిపారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో రెవిన్యూ, మెడికల్, ఐసిడిఎస్ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనాభా నిర్వహణ విధానం చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం డ్రాఫ్ట్ పేపర్‌ను విడుదల చేసిందన్నారు. సాధారణంగా జనాభా పెరుగుదల, తగ్గుదలలో వివిధ రకాల కారణాలు ఉంటాయని, భవిష్యత్తు తరాలకు మంచి సమాజాన్ని అందించేందుకు ప్రత్యేకమైన జనాభా నిర్వహణ విధానం రూపొందించేందుకు సర్వే నిర్వహిస్తున్నట్లు అన్నారు. దేశంలో యూత్ రేటింగ్ పూర్తిగా తగ్గిపోయిందన్నారు. ప్రతి కుటుంబంలో జనాభా పెరుగుదలకు అవగాహన ఎంతో అవసరమన్నారు. ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా క్యూఆర్ కోడ్ ద్వారా 9 ప్రశ్నలు ఇవ్వడం జరిగిందని, వాటి ద్వారా ప్రజల నుంచి అభిప్రాయలను సేకరించాలని సచివాలయ ఉద్యోగులను ఎంపీడీవో ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్ బాలకృష్ణ, ఈఓఆర్డీ విజయభాను, ఏఎస్ఓ రామాంజనేయులు, ఐసీడీఎస్ సూపర్వైజర్లు పద్మావతి, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ భూములు కాపాడండి

విశాలాంధ్ర బ్యూరో – నంద్యాల : నంద్యాల పట్టణ శివారు వైఎస్సార్ నగర్‌లో దేవాలయానికి సంబంధించిన భూమిని కబ్జాదారుల నుంచి కాపాడాలని జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణాకు నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ శివారులోని వైఎస్సార్ నగర్‌లోని టీచర్స్ కాలనీలో పెద్దమ్మ, సుంకలమ్మ దేవాలయాన్ని ఆ ప్రాంత ప్రజలు ఏర్పాటు చేస్తున్నారని, పేద ప్రజలైనా దేవాలయం నిర్మించడానికి ముందుకు రావడం సంతోషకరమని, ఇటీవల కొందరు కబ్జాదారులు నకిలీ పట్టాలు సృష్టించి దేవాలయానికి సంబంధించిన 30 సెంట్ల భూమిని అమ్ముకునే ప్రయత్నం చేస్తున్నారని, ఆ ప్రాంతవాసులు నన్ను కలిసి న్యాయం చేయాలని కోరారనీ ఎస్పీకి వివరించారు. దేవాలయాలకు చెందిన భూములు, స్థలాలు ఆక్రమించినా, విక్రయించినా నేరమనీ, దేవాలయాల భూముల పరిరక్షణకు ముందుంటామని భరోసా ఇచ్చారు.

ఘనంగా యాగంటిపల్లె పెద్దమ్మ దేవర

విశాలాంధ్ర – బనగానపల్లె : మండల పరిధిలోని యాగంటి పల్లె గ్రామంలో పెద్దమ్మ దేవర బుధవారం గ్రామ పెద్దలు, కమిటీ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. 40ఏళ్ల తర్వాత పెద్దమ్మ దేవర వైభవంగా జరగడంతో గ్రామంలోని ప్రతి ఇల్లు బంధువులతో, ఆప్తులతో కళకళలాడింది. రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా రెడ్డి దేవర్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ ఉపసర్పంచ్ బండి మౌలిశ్వర్ రెడ్డి,పెద్దమ్మ తల్లి అర్చకులు కమిటీ సభ్యులు పూర్ణకుంభం సుస్వాగతం పలికారు. గ్రామంలోని ప్రజలు పెద్దమ్మ తల్లి అమ్మవారికి జంతు బలులు సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా సీఐ ప్రవీణ్ కుమార్, సీఐ మంజునాథ్ రెడ్డి, ఎస్సై దుగ్గిరెడ్డి, ఎస్ఐ వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు.

ప్రజల కోసం పని చేస్తున్న కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర – పెద్దకడబూరు : కూటమి ప్రభుత్వం ప్రజల కోసం పని చేస్తోందని మంత్రాలయం టీడీపీ ఇన్ చార్జ్ రాఘవేంద్రరెడ్డి, టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి స్పష్టం చేశారు. బుధవారం పెద్దకడబూరు మండలంలోని కల్లుకుంట – మేకడోణ గ్రామాల మధ్య రూ. 1.30 కోట్లతో వ్యయంతో తారురోడ్డు నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లుకుంట – మేకడోణ గ్రామాల మధ్య మూడు కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు నిర్మాణం చేపడతామన్నారు. కూటమి ప్రభుత్వంతోనే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిలోపే గ్రామాల్లో లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణం, గ్రామాల మధ్య తారురోడ్లు నిర్మిస్తున్నామని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే చాలా పెద్దకడబూరు మండలానికి రూ.2.5 కోట్లు మంజూరు చేసి గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దారని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రోడ్లు గుంతలు పడి అస్తవ్యస్తంగా తయారయ్యాయన్నారు. రాబోయే రోజుల్లో మండ లంలోని వివిధ గ్రామాల్లో ఉన్న రహదారులన్నిటికి మరమ్మతులు చేస్తామని స్పష్టం చేశారు.

ఏరువాకను ప్రారంభించిన టీడీపీ నేతలు : కల్లుకుంట గ్రామ శివారుల్లో ఏరువాక పౌర్ణమి పండుగ సందర్భంగా రైతులు ఏర్పాటు చేసిన కాడెద్దులతో పొలంలో మంత్రాలయం టీడీపీ ఇన్ చార్జ్ రాఘవేంద్రరెడ్డి, టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, టీడీపీ మండల అధ్యక్షులు గవిగట్టు ఈరన్న, టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు కోడిగుడ్ల ఏసేపు ఏరువాకను ప్రారంభించారు. ఏరువాక సాగారో రన్నో చిన్నన్నా అంటూ పొలంలో వ్యవసాయ సాగు చేశారు. ఈ ఏడాది సకాలంలో వర్షాలు కురిసి రైతులకు పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ ఇంచార్జీ విష్ణువర్ధన్ రెడ్డి, మండల నాయకులు పురుషోత్తం గౌడ్, టీడీపీ నాయకులు మీ సేవా ఆంజనేయులు, తలారి అంజీ, విజయ్ కుమార్, దాసప్ప రెడ్డి, తాయన్న, సర్దార్ బాష, నరసప్ప, వీరేష్ గౌడ్, చంద్ర, నరసింహులు, సొంటెన్న, ఆదాం, మునెప్ప, నర్సిరెడ్డి, బొగ్గుల నరసన్న తదితరులు పాల్గొన్నారు.

31వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

విశాలాంధ్ర – కోడుమూరు: రిజర్వేషన్ పోరాట సమితి 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కోడుమూరు నియోజకవర్గ ఇన్చార్జి రెడ్డిపోగు భాస్కర్ మాదిగ పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం కోడుమూరు మండలంలోని గోరంట్ల, వెంకటగిరి గ్రామాల్లో కోడుమూరు మాజీ మండల అధ్యక్షులు ఎస్ నాగేష్ మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశాలకు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కోడుమూరు నియోజకవర్గ ఇంచార్జీ రెడ్డిపోగు భాస్కర్ మాదిగ తదితరులు హాజరయ్యారు. ముందుగా ఆయా గ్రామాల్లోని రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు, కార్యకర్తలను కలుసుకొని జూలై 7న రిజర్వేషన్ పోరాట సమితి 31వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని కోరారు. జెండా దిమ్మెలను పరిశీలించి, దిమ్మెలకు రంగులు వేయాలని సూచించారు. ఈ సందర్భంగా రెడ్డిపోగు భాస్కర్ మాదిగ మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జులై 7వ తేదీన గ్రామాలలో జెండా దిమ్మెను నిర్మించి, జెండాను ఆవిష్కరణ చేయాలని సూచించారు. ఇన్ని రోజులు మన పోరాటానికి అండగా ఉండి నిలిచిన ప్రతి ఒక్క కులానికి మనం కృతజ్ఞతలు తెలియజేయాలన్నారు. ఆరోజు గ్రామ సర్పంచ్ ఆహ్వానించి వారికి సన్మానం చేయాలని వారన్నారు. గత 30 ఏళ్ల నుండి కేవలం వర్గీకరణ కొరకే కాకుండా, అనేక పథకాల కొరకు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎన్నో ఉద్యమాలు చేసి సాధించిందన్నారు. ఆరోగ్యశ్రీ, దివ్యాంగుల పెంఛన్ పెంపు, వృద్ధాప్య, వితంతు, పెన్షన్ పెంపు కొరకు ఉద్యమాలు చేసి సాధించి పెట్టిందని గుర్తు చేశారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం మంద కృష్ణ మాదిగ సమాజానికి చేసిన సేవలకు గుర్తించి పద్మశ్రీ ప్రకటించడం జరిగిందన్నారు. రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డు రావడం మన జాతికే గర్వకారణం అన్నారు.గ్రామంలో విద్యార్థులని మంచిగా చదివించి మనం సాధించిన వర్గీకరణ ఫలాలను అందరం అనుభవించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కట్టెల రాజు మాదిగ, గోరంట్ల మాజీ డీలర్ అయ్యన్న, బతుకమ్మ, రాముడు, అయ్యన్న, గోవిందు, గోరంట్ల, వెంకటగిరిదేవరాజ్, లక్ష్మన్న, రంగన్న, దస్తగిరి, గిడ్డయ్య, రాజు, లక్ష్మణ్, దేవా, గ్రామస్తులు హుస్సేన్, కృష్ణ, వెంకటేష్, రామచంద్రులు, సత్యరాజు, యుగంధర్, అంజి, హనుమంతు, ఎల్లకృష్ణ, బాలరాజు, తిమ్మరాజు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.